క్లుప్తంగా

ధాన్యం త్వరగా కొనుగోలు చేయాలి


మాట్లాడుతున్న బీజేపీ నాయకులు

హుజూరాబాద్‌రూరల్: ప్రభుత్వం కొనుగోలు కేంద్రాల ద్వారా ధాన్యం త్వరగా కొనుగోలు చేయాలని బీజేపీ నాయకులు కోరారు. ఆదివారం మండలంలోని ఐకేపీ, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలోని కొనుగోలు కేంద్రాలను సందర్శించారు. ఈసందర్భంగా జిల్లా కార్యదర్శి బింగి కరుణాకర్ మాట్లాడుతూ.. జిల్లా వ్యాప్తంగా ధాన్యం చాలా చోట్ల కొనుగోళ్ల ప్రారంభంకాక రైతులు ఆందోళనకు గురవుతున్నారన్నారు. కొనుగోళ్ల విషయంలో ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి వొడితెల ప్రణవ్ ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు. సన్నరకం ధాన్యానికి ప్రభుత్వం ఇవ్వాల్సిన బోనస్ వెంటనే ప్రకటించాలన్నారు. కొనుగోళ్ల ప్రక్రియ వేగవంతం చేయాలన్నారు. కార్యక్రమంలో నాయకులు రాములకుమార్, మేకల శ్రీనివాస్, కొండల్‌రెడ్డి, చీదురాల శ్రీనివాస్‌రెడ్డి, నరేడ్ల చైతన్యరెడ్డి, సాయిబాబా, పంజాల వెంకన్నగౌడ్, ప్రవీణ్ ఉన్నారు.

క్షీరాభిషేకం


క్షీరాభిషేకం చేస్తున్న విలాసాగర్ గ్రామస్తులు

జమ్మికుంట: మండలంలోని విలాసాగర్, ఓదెల మండలం రూపునారయణపేట మధ్య మానేరు వాగుపై వంతెన నిర్మాణానికి రూ.80కోట్లు నిధులు మంజురు కృషి చేసి ఎమ్మెల్యే విజయరామణారావు, కాంగ్రెస్ పార్టీ హుజూ రాబాద్ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ చిత్ర పటానికి ఆదివారం విలాసాగర్ గ్రామస్తులు క్షీరాభిషేకం కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా మానేరు వాగు రెండు ప్రక్కల రాకపోకలకు బ్రిడ్జి నిర్మాణంతో సౌకర్యంగా ఉంటుందని అనందం వ్యక్తం చేశారు. సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రులు పొన్నం ప్రభాకర్, మంత్రి శ్రీధర్‌బాబులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు రాచపల్లి సాగర్, మొరెశివ, రాచపల్లి సమ్మయ్య, రాచపల్లి శ్రీనివాస్, శశికుమార్, ఎండి ఇమ్రాన్, మోరె హరి, రాచపల్లి రాజకుమార్, చంద్రగిరి కుమార్,తోపాటు గ్రామస్థులు పాల్గొన్నారు.

సమస్య పరిష్కరించండి


మాట్లాడుతున్న ముదిరాజ్‌లు

గన్నేరువరం: మల్లికార్జునకుంట చెరువు ఉమ్మడి సొసైటీకి చెందినదని, చీమలకుంటపల్లె, గునుకులకొండాపూర్, గుండ్లపల్లి గ్రామాల్లోని చెరువులన్నింటిని కలిపి పొత్తుల సొసైటీగా ఏర్పాటు చేశామని చీమలకుంటపల్లె ముదిరాజ్‌లు తెలిపారు. ఆదివారం చెరువు వద్ద మాట్లాడుతూ.. 2020లో జరిగిన ఒప్పందం ప్రకారం చీమలకుంటపల్లె ముదిరాజ్‌ల సమస్యను చొక్కాలపల్లె ముదిరాజ్‌లు పరిష్కరించడం లేదన్నారు. ఈక్రమంలో సంబంధిత చెరువులో 25 వేల చేపపిల్లలను విడుదల చేశామన్నారు. పొత్తుల చెరువులోనే చొక్కాలపల్లె ముదిరాజ్‌లు ఈ నెల 15న చేప పిల్లలు వదిలారని, వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం సభ్యులు పోలవేణి ఆగయ్య, మల్లేశం, ఆగయ్య, శ్రీని వాస్, సంతోష్, రమేష్, రవి, శ్యామ్, శ్రీని వాస్, మల్లేశం, శ్రీకాంత్, పవన్ పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే లక్ష్యం


చెక్కులు పంపిణీ చేస్తున్న వొడితెల ప్రణవ్

హుజూరాబాద్‌రూరల్: ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని కాంగ్రెస్ పార్టీ హుజూరాబాద్ నియోజకవర్గ ఇన్‌చార్జి వొడితెల ప్రణవ్ అన్నారు. పట్టణంలోని పార్టీ కార్యాలయంలో ఆదివారం సీఎం సహాయ నిధికి దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేశారు. కార్పొరేట్ ఆసుపత్రుల్లో వైద్యం చేయించుకున్న వారికి ఆర్థిక ఇబ్బంది కలగకూడదని చెక్కులు అందిస్తున్నామని, చెక్కుల మంజూరుకు కృషి చేసిన సీఎం, మంత్రి పొన్నం ప్రభాకర్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

బియ్యం అందజేత

గన్నేరువరం: మండలంలోని జంగపల్లి గ్రామానికి చెందిన గుంటుక దేవేంద్ర ఇటీవల మృతి చెందగా కుటుంబ సభ్యులను పద్మశాలీ సంఘం సభ్యులు ఆదివారం పరామర్శించి రూ.రెండువేలు, బియ్యం అందజేశారు. కార్యక్రమంలో సంఘం మండల అధ్యక్షుడు గుంటుక లింగయ్య, ఆంజనేయులు, జక్కన మురహరి, తాటిపాముల ఆంజనేయులు, భూశంకర్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఉద్యమకారుల హామీలు నెరవేర్చాలి

జమ్మికుంట: తెలంగాణ ఉద్యమకారులకు ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను సీఎం రేవంత్‌రెడ్డి అమలు చేయాలని తెలంగాణ ఉద్యమకారుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎక్కటి సంజీవరెడ్డి అన్నారు. పట్టణంలో ఆదివారం రాష్ట్ర అధ్యక్షుడు సీమ సీనన్న ఆదేశాల మేరకు నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. ఉద్యమకారులను గుర్తించేందుకు కమిటీ, సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలన్నారు. కార్యక్రమంలో జమ్మికుంట, ఇల్లందకుంట అధ్యక్షులు మల్లేశ్, రాజబాబు, కుమారస్వామి, మల్లారెడ్డి, రాజేందర్, రమేశ్‌రెడ్డి, గురుకుంట్ల రాజీవ్, గోశెటి సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

గన్నేరువరం: ఎన్నికల సమయంలో ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయాలని ఉద్యమకారుల ఫోరం మండల అధ్యక్షుడు పీచు చంద్రారెడ్డి కోరారు. మండలంలోని పీచుపల్లి గ్రామంలో మాట్లాడారు. 250 గజాల ఇంటి స్థలం, పెన్షన్ అమలు చేయాలని, వచ్చే శాసనసభ సమావేశంలో ప్రత్యేక బడ్జెట్ కేటాయించాలన్నారు. రాష్ట్ర ఏర్పాటులో ఉద్యమకారుల పాత్ర మరువలేనిదని, ప్రభుత్వం ఇప్పటికైనా గుర్తించాలని కోరారు. సమావేశంలో ఏలేటి వెంకట్‌రెడ్డి, హన్మాను తిరుపతిరెడ్డి, నర్సింహారెడ్డి, బాపురెడ్డి పాల్గొన్నారు.


జమ్మికుంట: మాట్లాడుతున్న సంజీవరెడ్డి, తదితరులు

శంకరపట్నం: ఉద్యమకారులకు ఇందిరమ్మ ఇళ్లు పదిశాతం కేటాయించాని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం మండల అధ్యక్షుడు దేవునూరి అంకూష్ కోరారు. మండలంలోని కేశవపట్నంలో ఉద్యమకారుడు చెరుకు వెంకటేశంతో కలిసి మాట్లాడారు. గత ప్రభుత్వం త్యాగాల పునాదులపై పాలన చేసిందని, ఏనాడు ఉద్యమకారులను పట్టించుకోలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన 250 గజాల ఇంటి స్థలం కేటాయించాలని, వృద్ధ ఉద్యమకారులు, కళాకారులకు పెన్షన్ అందించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర సాధకులుగా గుర్తించి ఉద్యమకారుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని కోరారు. ఎన్నికల సమయంలో చేసిన హామీలపై ప్రభుత్వం స్పష్టమైన ప్రకటన చేయాలని విజ్ఞప్తి చేశారు.


గన్నేరువరం: మాట్లాడుతున్న పీచు చంద్రారెడ్డి



పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

రామడుగు: రామడుగు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 2012-13 పదో తరగతి విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈసందర్భంగా ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకుంటూ చదువుకున్న రోజులనాటి జ్ఞాపకాలను గుర్తుచేసుకున్నారు. అనంతరం విద్యా బుద్ధులు నేర్పిన గురువులను ఘనంగా సన్మానించారు.

మ్యాథ్స్ టాలెంట్ టెస్టు

చొప్పదండి: సదిశ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో నవంబర్ 10న పదో తరగతి విద్యార్థులకు మ్యాథ్స్ టాలెంట్ టెస్టు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. 70 మందిని ఎంపిక చేసి ప్రముఖ ప్రైవేటు కళాశాలల్లో ఇంటర్ విద్య అందిస్తామని, నవంబర్ 7 లోగా దరఖాస్తు చేసుకోవాలని నిర్వాహకులు సూచించారు. కరీంనగర్, వరంగల్, ఖమ్మం, సూర్యాపేట, గుంటూరు, నాందేడ్ జిల్లాల్లో పరీక్ష నిర్వహిస్తామన్నారు. మరిన్ని వివరాలకు గజ్జెల ప్రవీణ్ 9550895968 నంబర్ సంప్రదించాలని కోరారు.

విజయవంతం చేయాలి


మాట్లాడుతున్న సంఘాల నాయకులు

హుజూరాబాద్‌రూరల్: పట్టణంలోని సిటీ సెంట్రల్‌లో నవంబర్ 3న జరిగే పౌర సమాజంతో కోదండరాం మాటా ముచ్చట కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని టీజేఎస్ ప్రజా, ఉద్యోగ సంఘాల నాయకులు కోరారు. ఆదివారం పట్టణంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. ఎమ్మెల్సీ గా నియామకమై మొదటిసారి హుజూరాబాద్ పట్టణానికి వస్తున్నారు. కార్యక్రమంలో అన్నివర్గాల ప్రజలు, విద్యార్థులు, మేధావులు, ఉద్యమకారులు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో టీజేఎస్ ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇన్‌చార్జి రాజు, ప్రజా, ఉద్యోగ సంఘాల నాయకులు ఈశ్వర్ రెడ్డి, వేల్పుల రత్నం, ప్రభాకర్,మార్త రవీందర్, భీమోజు సదానందం, కొత్తూరి రమేశ్, పాక సతీశ్, సొల్లు బాబు పాల్గొన్నారు.

హామీల అమలులో కాంగ్రెస్ విఫలం

జమ్మికుంట: హామీల అమలులో కాంగ్రెస్ పూర్తిగా విఫలమైందని మాజీ మంత్రి, బీజేపీ రాష్ట్ర నాయకుడు నేరేళ్ల ఆంజనేయులు అన్నారు. ఆదివారం పట్టణం, మండలంలోని గ్రామాల్లో పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. బీఆర్ఎస్ రాష్ట్రాన్ని అప్పులపాలు చేసిందని, పార్టీకి భవిష్యత్ లేదని జోస్యం చెప్పారు. రాష్ట్రంలో బీజేపీకి అనుకూలమైన పరిస్థితులున్నాయని, రాబోయేది బీజేపీ ప్రభుత్వమని, అందుకు అనుగుణంగా పెద్ద ఎత్తున సభ్యత్వ నమోదు చేయించాలని సూచించారు. పట్టణంలో సభ్యత్వ నమోదు చేసిన పట్టణ అధ్యక్షుడు జీడి మల్లేశ్‌ను అభినందించారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు సంపత్‌రావు, జిల్లా కార్యదర్శి చెన్నమాధవుని నరసింహరాజు, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ పుప్పాల రఘు, పల్లపు రవి, ఠాగూర్ రాజేశ్, మధు, రాజు, రామ్, అప్పాల రవీందర్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

ఇల్లందకుంట: బీజేపీ సభ్యత్వ నమోదు మండల కేంద్రంలో మండల అధ్యక్షుడు సింగిరెడ్డి తిరుపతిరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఆంజనేయులు సభ్యత్వ నమోదును పర్యవేక్షించారు. ప్రతి కార్యకర్త క్రియాశీల సభ్యత్వం తీసుకునేలా కష్టపడి పనిచేయాలని సూచించారు. అనంతరం ఆంజనేయులను నాయకులు శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో రాష్ట్ర, జిల్లా నాయకులు పుప్పాల రఘు, సీహెచ్. నరసింహరాజ, ఎర్రబెల్లి సంపత్‌రావు, గురుకుంట్ల సాంబయ్య,ఎండి.షఫీఖాన్, రమేశ్, దుర్గయ్య, వినయ్ అజయ్, పాల్గొన్నారు.


సభ్యత్వ నమోదులో ఆంజనేయులు, తదితరులు

గన్నేరువరం: మండలంలోని గునుకులకొండాపూర్ గ్రామం ఆయా బూత్‌ల్లో పార్టీ మండల అధ్యక్షుడు నగునూరి శంకర్ ఆధ్వర్యంలో సభ్యత్వం నమోదు చేపట్టారు. వందకుపైగా సభ్యత్వాలు చేయడం జరిగిందని తెలిపారు. కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి పర్శరాములుగౌడ్, కార్యదర్శి బుర్ర శ్రీనివాస్, సోషల్ మీడియా కన్వీనర్ గూడెల్లి మల్లేశం, శక్తి ఇన్‌చార్జి కోతి ఆంజనేయులు, బూత్ అధ్యక్షుడు న్యాలపట్ల రవి పాల్గొన్నారు.

పవర్‌లూమ్ పరిశ్రమను ప్రభుత్వమే ఆదుకోవాలి

- మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్

గంగాధర: పవర్‌లూమ్ పరిశ్రమను ప్రభుత్వమే ఆదుకోవాలని మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ డిమాండ్ చేశారు. మండలంలోని గర్శకుర్తి గ్రామంలో పవర్‌లూమ్‌ను ఆదివారం పరిశీలించి కార్మికులతో మాట్లాడారు. పనులు లేక పస్తులుంటున్నామని కార్మికులు ఆవేదన వ్యక్తం చేసారు. బీఆర్ఎస్ బతుకమ్మ చీరల ఉత్పత్తులకు ఆర్డర్లు ఇచ్చి పరిశ్రమకు అండగా నిలిచిందని, ప్రస్తుతం ఎటువంటి ఆర్డర్లు లేకపరిశ్రమ మూత పడే ప్రమాదం ఏర్పడిందన్నారు. గర్శకుర్తి పవర్‌లూమ్ పరిశ్రమకు బతుకమ్మ చీరలతో పాటు స్కూల్ యూనిఫాం, రంజాన్‌కు వస్త్రాల ఉత్పత్తులకు ఆర్డర్లు ఇచ్చిందని, పనులు లేక కార్మికులు ఇబ్బంది పడుతుంటే, మరోవైపు చేనేత జౌళీశాఖ విజిలెన్స్ అధికారులు పవర్‌లూమ్స్ గుడ్డ ఉత్పత్తులపై దాడులు చేస్తూ కేసులుపెడుతున్నారని విమర్శించారు. బతుకమ్మ తరహా వస్త్ర ఉత్పత్తులకు ప్రభుత్వం ఆర్డర్లు ఇచ్చి ఆదుకోవాలని, బీఆర్ఎస్ నాయకులు, కార్మికులు ఉన్నారు.


పవర్‌లూమ్‌ను పరిశీలిస్తున్న సుంకె రవిశంకర్

రామడుగు: ఇటీవల మృతి చెందిన అలువాల రమ్యకృష్ణ కుటుంబాన్ని ఆదివారం చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ పరామర్శించారు. గాయపడిన జాతీయ యువజన అవార్డు గ్రహీత అలువాల విష్ణును ప్రమాదం గూర్చి అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో జాతీయ యువజన అవార్డు గ్రహీత రేండ్ల కళింగ శేఖర్, అమిరిశెట్టి భూంరెడ్డి, బీఆర్ఎస్ నాయకులు పూడూరి మల్లేశం, దాసరి రాజేందర్‌రెడ్డి, యువజన సంఘాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

'ప్రణవ్‌ను విమర్శించే స్థాయి బీఆర్ఎస్ నాయకులకు లేదు'

హుజూరాబాద్‌రూరల్: కాంగ్రెస్ పార్టీ హుజూరాబాద్ నియోజకవర్గ ఇన్‌చార్జి వొడితెల ప్రణవ్‌ను విమర్శించే స్థాయి బీఆర్ఎస్ నాయకులకు లేదని కాంగ్రెస్ నాయకులు అన్నారు. పట్టణంలోని పార్టీ కార్యాలయంలో ఆదివారం ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. కౌశిక్ రెడ్డి ప్రతిపక్షంలో ఒకలా అధికారంలో మరోలాగా మాట్లాడుతూ రాజకీయపబ్బం గడుపుతున్నారని, హుజూరాబాద్ అభివృద్ధిని గాలికొదిలేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. నాయకులు కిరణ్, సొల్లు బాబు, నేరేళ్ల మహేందర్ గౌడ్, కొలిపాక శంకర్, సందమల్ల బాబు, మిడిదొడ్డి రాజు, తునికి రవి, గంటా కిరణ్ రెడ్డి, కేఆర్ భిక్షపతి, చాంద్‌పాషా, పుల్ల రాధ, రేణుక, రియాజ్, సొల్లు సునీత, లక్ష్మీ, సునీత తదితరులున్నారు.

ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలి

కరీంనగర్: కార్మికులు ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి, యూనియన్ గౌరవ అధ్యక్షుడు పున్నం రవి అన్నారు. కోతిరాంపూర్ ముకుందలాల్ మిశ్రాభవన్‌లో ఆదివారం జరిగిన ప్రైవేటు సెక్యూరిటీ గార్డ్స్ అలైడ్ వర్కర్స్ యూనియన్ సీఐటీయూ జిల్లా సదస్సులో మాట్లాడారు. సెక్యూరిటీ గార్డ్స్, వాచ్‌మెన్, స్వీపర్స్, హౌస్‌కీపింగ్, వార్డుబాయ్, కార్మికులకు ఉద్యోగ భద్రత లేదని, 12 గంటలు పనిచేయించుకుంటూ తక్కువ వేతనం చెల్లిస్తూ శ్రమను దోచుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికులందరికీ సీఐటీయూ అండగా ఉంటుందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు జోక్యం చేసుకొని ప్రైవేటు సెక్యూరిటీ గార్డులు, హౌస్ కీపింగ్, వార్డుబాయ్, అపార్ట్‌మెంట్‌లలో పనిచేసే కార్మికుల సంక్షేమానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో సహాయ కార్యదర్శి నోముల జగన్, ఉపాధ్యక్షులు గున్నాల మల్లేశం భాస్కర్, పరుశురాం, సుంక కుమార్, చరణ్, నాంపెల్లి, రొడ్డ వాసుదేవయ్య, గసికంటి నరసయ్య, తమ్మడి నరేందర్, కాసు రాజ్‌కుమార్, మల్లేశం, ఓదెల రాజు, శంకర్ తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న పున్నం రవి

చిగురుమామిడి రెడ్డి జేఏసీ


రాజేశ్వర్‌రెడ్డికి ధ్రువపత్రం అందిస్తున్న రెడ్డి జేఏసీ జిల్లా అధ్యక్షుడు రాజారెడ్డి, తదితరులు

చిగురుమామిడి: చిగురుమామిడి రెడ్డి జేఏసీ ఎన్నికలు ఆదివారం నిర్వహించారు. మండల అధ్యక్షుడిగా కల్వల రాజేశ్వర్‌రెడ్డి, ఉపాధ్యక్షుడిగా కరివేద మహేందర్‌రెడ్డి, ప్రధానకార్యదర్శిగా మంకు శ్రీనివాస్‌రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఐరెడ్డి చంద్రారెడ్డి, యూత్ అధ్యక్షుడిగా తాటికొండ సందీప్‌రెడ్డి, గౌరవాధ్యక్షుడిగా చీల లక్ష్మారెడ్డి, సింగిరెడ్డి స్వామిరెడ్డిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు రెడ్డి జేఏసీ నాయకులు తెలిపారు. కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా రెడ్డి జేఏసీ అధ్యక్షుడు జె. రాజారెడ్డి, ప్రధానకార్యదర్శి ఏ. చుక్కారెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ దారం జగన్నారెడ్డితో పాటు ఆయా గ్రామాల అధ్యక్షులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి పోరాటాలే శరణ్యం

చొప్పదండి: ప్రజా సమస్యల పరిష్కారానికి పోరాటాలే శరణ్యమని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు గీట్ల ముకుందరెడ్డి అన్నారు. పట్టణంలో సీఐటీయూ కార్యాలయంలో ఆదివారం మండల ప్రజా సంఘాల సమన్వయ కమిటీ విస్తృత సమావేశం నిర్వహించారు. కార్యక్రమానికి హాజరై మాట్లాడారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ప్రజలపై భారం మోపుతుందని, కార్మికులు పోరాడి సాధించుకున్న 29 చట్టాలను కుదించి నాలుగు లేబర్ కోడ్‌లు తీసుకువచ్చిందని విమర్శించారు. కార్మిక వ్యతిరేక విధానాలపై ప్రజా సంఘాలు కలిసి పోరాటం చేయాల్సి ఉందన్నారు. అనంతరం కమిటీని నియమించారు. కన్వీనర్‌గా గంగిపల్లి కుమార్, సభ్యులుగా శేఖర్, మల్లేశం, వసంత, శంకర్, శ్రీనివాస్‌ను ఎన్నుకున్నారు.

తిరుమల సన్నిధిలో రామడుగు సింగిల్ విండో చైర్మన్ దంపతులు



రామడుగు: రామడుగు మండల సింగిల్ విండో చైర్మన్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు వీర్ల వెంకటేశ్వర్‌రావు, మాజీ జెడ్పీటీసీ వీర్ల కవిత దంపతులు ఆదివారం వివాహ వార్షికోత్సవం పురస్కరించుకొని తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు. అనంతరం కల్యాణోత్సవంలో పాల్గొని వేద ఆశీర్వచనాలు తీసుకున్నారు. బీఆర్ఎస్ నాయకులు మహాలక్ష్మీ దేవాలయంలో ప్రత్యేకంగా పూజాకార్యక్రమాలను నిర్వహించి పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు ఆరెపెల్లి ప్రశాంత్, కల్లెపల్లి ప్రహ్లాద్, కల్లెపల్లి శివకుమార్, అసంపల్లి ప్రశాంత్ పలువురు పాల్గొన్నారు.



చొప్పదండి: మండలంలోని ఆర్నకొండ గ్రామ శివారు నోముల రాజయ్యపల్లి వద్ద మిషన్ భగీరథపై పులైన్ రెండేళ్లుగా లీకేజీ అవుతున్నా పట్టించుకోవడం లేదు. ఇళ్ల చివరలో ప్రధాన రోడ్డు పక్కన త్రీహెచ్‌పీ మోటారు పంపు పోసే విధంగా నీరు లీకేజీ అవుతుందని, అధికారులకు ఎన్నిసార్లు చెప్పినా పట్టించుకోవడంలేదు. సంబంధిత అధికారులు ఇకనైనా చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.


- కళ్మెం రాజిరెడ్డి, ఆర్నకొండ

సమస్య పరిష్కారానికి సంప్రదించాల్సిన అధికారి
వేణుగోపాల్, ఎంపీడీవో, చొప్పదండి, సెల్ నంబర్ : 9951832435

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సాప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్లు: 9848408781, 8790144227, 9393557752

'దామన్న'ను మరిచిన తమ్ముళ్లు

- అటకెక్కిన విగ్రహ ఏర్పాట్లు
- ప్రభుత్వమే నిర్మించాలని డిమాండ్



వీణవంక: ఉమ్మడి రాష్ట్రంలో వైట్ అండ్ వైట్ లీడర్‌గా వీణవంక మండలం మామిడాలపల్లి గ్రామానికి చెందిన దివంగత నేత ముద్దసాని దామోదర్‌రెడ్డి గుర్తింపు పొందారు. ఉంగరాల జుట్టు, వైట్ షర్టు, ప్యాంట్, బూట్లతో ఆయన లైఫ్ స్టైల్ ప్రత్యేకకంగా ఉండేది. దివంగత ముఖ్యమంత్రి ఎన్టీఆర్.. దామన్నను కమలాపూర్ కుర్రోడిగా పిలిచేవారు. చిన్నవయస్సులోనే ఎమ్మెల్యే, మంత్రిగా పని చేసిన ఆయన 2012లో అనారోగ్యంతో మృతిచెందాడు. మరణానంతరం ఆయన విగ్రహం ఏర్పాటు చేస్తామని అభిమానులు, నాయకులు ఎన్నోసార్లు ప్రకటించినా ఇప్పటి వరకు కార్యరూపం దాల్చలేదు. ఇప్పుడు ప్రభుత్వమే దామన్న విగ్రహం ఏర్పాటు చేయాలనే ప్రతిపాదన తెరపైకి వచ్చింది. ఆయన పేరుతో బీఆర్ఎస్, కాంగ్రెస్ నాయకులు ఓట్లు దండుకున్నారని, ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వం విగ్రహం ఏర్పాటు చేయాలని ఆయన అభిమానులు తెరపైకి తీసుకొచ్చినట్టు తెలిసింది. 1983లో టీడీపీలో చేరగా 1985లో జరిగిన ఎన్నికల్లో ఎన్టీఆర్ ఎమ్మెల్యే టికెట్ ఇచ్చారు. కమలాపూర్ నుంచి పోటీ చేసి ఐదుసార్లు ఎమ్మెల్యేగా, మూడుసార్లు మంత్రిగా పని చేశారు. ఎన్టీఆర్‌కు నమ్మిన బంటుగా దామన్నకు గుర్తింపు వచ్చింది. స్వగ్రామంలో దహన సంస్కారాల అనంతరం నాటి సీఎం చంద్రబాబునాయుడు దామన్నకు నివాళి అర్పించి విగ్రహం ఏర్పాటు చేస్తామని ప్రకటించినా కార్యరూపం దాల్చలేదు. రెండు, మూడు రోజుల్లో దామన్న అభిమానులు, పార్టీలకతీతంగా కార్యాచరణ ప్రకటించే అవకాశం ఉన్నట్లు సమాచారం.

సంక్షిప్త వార్తలు

● కష్టపడితేనే ప్రభుత్వ కొలువు

గన్నేరువరం: కష్టపడి చదివితేనే ప్రభుత్వ ఉద్యోగం సాధించవచ్చని సీపీఎస్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి హన్మండ్ల భాస్కర్ అన్నారు. ఇటీవల డీఎస్సీలో ఉపాధ్యాయుడిగా నియామకమైన చీమలకుంటపల్లె గ్రామానికి చెందిన రామిడి సాగర్‌ను ఆదివారం సన్మానించి అభినందించారు. సాగర్ సతీమణి నవ్య ఉపాధ్యాయురాలిగా నియామకం కావడం అభినందనీయమని, యువత వీరిని ఆదర్శంగా తీసుకోవాలన్నారు. సుధాకర్, శాంత, కుమార్‌సింగ్, రాణి పాల్గొన్నారు.

● మంత్రి వర్గ ఆమోదం శుభపరిణామం

చిగురుమామిడి: ఇందిరమ్మ ఇళ్ల మంజూరుకు రాష్ట్ర కేబినెట్ ఆమోదం తెలిపిందని, సామాన్య ప్రజలు సంతోషించదగిన విషయమని కాంగ్రెస్ పార్టీ నాయకుడు, మాజీ జెడ్పీటీసీ గీకురు రవీందర్ అన్నారు. నియోజకవర్గానికి 3,500 ఇళ్లు మంజూరు చేస్తామని ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం శుభపరిణామం, అర్హులైన నిరుపేదలకు ఇల్లు మంజూరయ్యే అవకాశం ఉందని, ప్రభుత్వం కులగణన చేపట్టిందని, అన్ని కులాలకు తగిన న్యాయం జరిగే అవకాశం ఉందన్నారు.

● ఆర్థికసాయం

మానకొండూర్: మండలంలోని ముంజంపల్లి గ్రామానికి చెందిన కుక్క రాజయ్య ఇటీవల మృతిచెందగా మృతుని కుటుంబ సభ్యులకు 1986 పదో విద్యార్థులు రూ.14,601 అందజేశారు.

● సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ

చిగురుమామిడి: నవాబుపేటలో ఆదివారం సీఎం సహాయనిధి చెక్కులు పంపిణీ చేశారు. కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో పలువురికి మంజూరైన చెక్కులను అందజేశారు.

ఇల్లందకుంట: పేదల సమస్యల పోరాడాలని సీపీఎం జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవరెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం మండలకేంద్రంలో ప్రజాసంఘాల సమన్వయ కమిటీ సమావేశం చెల్పూరి రాములు అధ్యక్షతన జరిగింది. సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.

● జగిత్యాలకు తరలిన నాయకులు

హుజూరాబాద్‌రూరల్/రామడుగు/శంకరపట్నం: జగిత్యాలలో నిర్వహించిన ఉమ్మడి ఎమ్మార్పీఎస్ సదస్సుకు ఆదివారం హుజూరాబాద్, రామడుగు, శంకరపట్నం మండలాల నుంచి నాయకులు తరలివెళ్లారు. ఎస్సీ వర్గీకరణ అమలు చేస్తామని ప్రకటించిన సీఎం రేవంత్ రెడ్డి మాట తప్పడంతో మాదిగలకు అన్యాయం జరుగుతుందన్నారు.

క్రైం కార్నర్..

పేకాటరాయుళ్లపై కేసు

రామడుగు: మండల కేంద్రం పరిధి నర్సింగరావు చెరువు సమీపంలో ఆదివారం పేకాడుతున్న ముగ్గురిని ఎస్సై వి.శేఖర్ ఆధ్వర్యంలో పోలీసులు పట్టుకున్నారు. ముగ్గురి నుంచి రూ.ఏడువేలకుపైగా స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేశామన్నారు.

ఆటో బోల్తా నలుగురికి గాయాలు

మానకొండూర్: మండలంలోని గట్టుదుద్దెనపల్లి కాకతీయ కాలువ వద్ద ఆదివారం ఆటోబోల్తా పడటంతో నలుగురికి గాయాలయ్యాయి. స్థానికులు తెలిపిన వివరాలు.. కరీంనగర్ నుంచి కేశవపట్నం వెళ్తున్న ఆటో అదుపుతప్పి బోల్తా పడటంతో డ్రైవర్‌తో సహా నలుగురు గాయపడ్డారు. 108లో కరీంనగర్ గవర్నమెంట్ హాస్పిటల్‌కు తరలించామన్నారు.

చికిత్స పొందుతూ వృద్ధురాలి మృతి

గన్నేరువరం: మండలంలోని చొక్కారావుపల్లె గ్రామానికి చెందిన ముస్కు లచ్చవ్వ(70) ఆదివారం మృతి చెందినట్లు ఎస్సై తాండ్ర నరేశ్ తెలిపారు. లచ్చవ్వకు నలుగురు కూతుళ్లు, భర్తలో గతంలో చనిపోయాడు. వృద్ధాప్యంలో అల్లుళ్ల ఇంటికి వెళ్లడం ఇష్టం లేక శనివారం పురుగుమందు తాగింది. గమనించిన కుటుంబసభ్యులు చికిత్స నిమిత్తం కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందింది. కూతురు నాగవ్వ ఫిర్యాదుతో కేసు నమోదు చేశామని ఎస్సై వివరించారు.

కేసులు నమోదు చేయిస్తున్నారు

జమ్మికుంట: మున్సిపల్ పరిధిలోని ధర్మారం శివారు సర్వే నెంబర్ 465/4లో ఆరుగుంటల పట్టాభూమిని 2004లో తల్లితండ్రులు కొనుగోలు చేశారు, మా అధినంలో ఉండగా ఎలాంటి సంబంధం లేని ఓ వ్యక్తి భూమి కబ్జా చేయడానికి ప్రయత్నిస్తున్నాడని మున్సిపల్ పరిధి కొత్తపల్లికి చెందిన కాటిపల్లి రాజు ఆదివారం ప్రకటనలో ఆవేదన వ్యక్తం చేశాడు. భూమి చదును చేస్తుండగా పలుకుబడితో కేసులు నమోదు చేయించారని, అన్యాయాన్ని ఆధారాలతో ఇటీవల కలెక్టర్, సీపీకి వివరించానని పేర్కొన్నాడు. పూర్తి స్థాయిలో విచారణ జరపాలని అధికారులను వేడుకున్నాడు.

ఇసుక ట్రాక్టర్ పట్టివేత

జమ్మికుంట: అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న ఇసుక ట్రాక్టర్‌ను పట్టుకొని కేసు నమోదు చేసినట్లు టౌన్ సిఐ వరంగంటి రవి ఆదివారం తెలిపారు. పట్టణంలో బొమ్మల గుడి వద్ద అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్‌ను పట్టుకున్నారు. ఏలాంటి అనుమతులు లేకుండా మండలంలోని విలాసాగర్ గ్రామానికి చెందిన సిరిసెటి నరేష్ అనే వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు సిఐ తెలిపారు.